వాయిస్ టుడే

హైదరాబాద్
శనివారం, 11 నవంబరు, 2023

## దొంగ వైద్యున్ని పట్టుకున్న జిల్లా వైద్య అధికారి డాక్టర్ రఘునాథ స్వామి

నిందితుడు ఫేక్ సర్టిఫికెట్స్ తో పలువురికి వైద్యం

దయాబెటిక్, ఫిజిషియన్, పీడియాట్రిషన్ వైద్యునిగా అవతారమెత్తిన సుకుమార్..

క్లినిక్ ను సీజ్ చేసిన అదికారులు

మోసలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం..

జిల్లా వైద్య అధికారి రఘునాథ స్వామి..



మేడిపల్లి, నవంబర్ 10 (వాయిస్ టుడే) :మేడ్చెల్ జిల్లా మేడిపల్లి మండలం పిర్జాదిగూడ 8 వ డివిజన్ లో గల ఓ నకిలి వైద్యుని గుట్టు రట్టు చేసారు జిల్లా వైద్య అధాకారి డాక్టర్ రఘునాథ స్వామి.వివరాలు ఇలా తెలియజెసారు..గత సంవత్సర కాలంగా పిర్జాదిగూడ 8 వ డివిజనలో సుకుమార్ అనే వ్యక్తి ఫేక్ సర్టిఫికేట్లతో చలామని అవుతు ఓమిని క్లీనిక్ లో పలువురికి వైద్యం అందిస్తున్నాడు. తాను డయాబిటాలజిస్ట్ ని అని ఫీజీషియన్ ని అని,చిన్న పిల్లల వైద్యుడిని అంటు పలురకాలగా అవతారలెత్తి అమాయక ప్రజలను మోసగిస్తున్న వ్యక్తిని స్తానికుల పిర్యదు మేరకు ఎట్టకేలకు జిల్లా వైద్య అధికారి నకిలి వైద్యుని పై విచారణ జరిపించి నిర్ధారించి నిందుతుని క్లీనిక్ ను శుక్రవారం సీజ్ చేసారు.జిల్లా వైద్య అధికారి రావడం గమనించిన నకిలి వైద్యుడు తన షాప్ మూసుకుని లోపలనె ఉండి అధికారులకు తిరుపతిలో ఉన్న వారం రోజులు తరువాత వస్తానని ఫోన్ ద్వారా తెలియజేసాడు, కాని వైద్యుడు లోపలే ఉన్నడని గమనించిన అదికారులు నిందుతుని అధికారుల సమక్షంలో బయటకు తీసుకు వచ్చి క్లీనిక్ ను సీజ్ చెసారు. ఈవిదమైన మోసలకు పాల్పడిన వారిపై పై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య అధికారి రఘునాథ స్వామి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ నారాయణ, ఉప్పల్ మెడికల్ ఆఫీసర్ సౌందర్యలత,డెమో అంజన్న తదితరులు పాల్గోన్నారు.

## సత్తయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన బి ఆర్ యస్ పార్టీ రాష్ట్ర నేత గడ్డమీది శ్రీకాంత్ రెడ్డి



గంభీరావుపేట నవంబర్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ఇటీవల చేపల వేటకు వెళ్లి మానేరు వాగులో బండల మధ్య చిక్కుకుని మృతి చెందిన నూనె సత్తయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు బి ఆర్ యస్ పార్టీ రాష్ట్ర నేత గడ్డమీది శ్రీకాంత్ రెడ్డి..పరామర్శించిన అనంతరం వారి. కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఒదార్చి ధైర్యం చెప్పారు. గడ్డమీది శ్రీకాంత్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన వారీ కుటుబసభ్యులకు బియ్యం వితరణ చేశారు.

## ప్రభుత్వ పథకాలను పదే పదే ప్రజలకు వివరించాలి

### రామంతపూర్ డివిజన్ బూత్ కమిటీ సభ్యులతో సమావేశమైన శ్రీధర్ రెడ్డి



ఉప్పల్ అసెంబ్లీ ఎన్నికల బూత్ కమిటీ సభ్యులు, చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రతి గడపకి తీసుకెళ్లి వారి అమూల్యమైన ఓటు ను అభ్యర్థించాలని, ఉప్పల్ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి అన్నారు. గురువారం రామంతపూర్ కినార గ్రాండ్ హొటల్ లో బూత్ కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, దిశానిర్దేశం చేయడం జరిగింది. ఎన్నికల సమయం అయ్యేవరకు ప్రతి ఇంటికి రెండు మూడు పర్యాయాలు బూత్ కమిటీ సభ్యులు తిరగాలని అన్నారు. అలాగే మానిఫెస్టో ను పదే పదే ప్రజలకు వివరించి, రాబోయే రోజుల్లో మరింత సంక్షేమం ప్రజలకు అందించాలనే తపనతో మనమంతా పనిచేయాలని కోరారు.

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే ముచ్చటగా మూడోసారి రాష్ట్రం లో కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అలాగే బండారి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకునే బాధ్యత మనందరిది అని వారికి సూచించారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంధం నాగేష్, పసుల ప్రభాకర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ముస్తాక్, బాబు యాదవ్, ముఖ్య నాయకులు, ప్రధాన కార్యదర్శిలు, కార్యదర్శులు లతో పాటు బూత్ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ అభివృద్ధిని చూసి బండారు లక్ష్మారెడ్డి ని గెలిపించండి

### ఉప్పల్ బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకుడు మంచి కంటి రాజా వర్ధన్ గుప్తా

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– ఉప్పల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, ఉప్పల్ మని కృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఉప్పల్ మండల ఆర్యవైశ్య చైర్మన్ టిఆర్ఎస్ నాయకుడు మంచి కంటి రాజా వర్ధన్ గుప్తా ఆధ్వర్యంలో ప్రచారం జోరుగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉప్పల్లోని, రాజు నగర్ కాలనీ, లక్ష్మారెడ్డి కాలనీ, సూర్య నగర్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ లోని ఆయా ప్రాంతాలలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి టిఆర్ఎస్ అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డికి అత్యధిక ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల కోసం వారు వివరించారు. నిరుపేదలకు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి,, వృద్ధాప్య పెన్షన్, విడో పెన్షన్, ఆహార భద్రత కార్డు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, గృహలక్ష్మి పథకం, రైతుబంధు లాంటి పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అందజేస్తుందన్నారు. జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారితో గెలిపించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు మేకల మధుసూదన్ రెడ్డి, నయాబ్ వెంకటేశ్వర్లు, బంగ్లా శ్రీనివాస్ రెడ్డి, బింగి భరత్ గౌడ్, బ్రహ్మాచారి, రాయినికుంట్ల కిరణ్ గుప్తా, బి లక్ష్మణ్ గౌడ్, చౌదరి, మల్లేష్, కావలి రాము, కావలి లక్ష్మణ్ ,నాని ,అరవిందు యాదవ్, తదితర అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన సబితా ఇంద్రారెడ్డి




ఎల్బీనగర్, వాయిస్ టుడే: మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి. ఎంపీ రంజిత్ రెడ్డి, మాజీ ఎమ్యేల్యే తీగల కృష్ణారెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి, మీర్ పేట్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్, మైనార్టీ నాయకులు అబూ బఖర్ లతో కలిసి సబితా ఇంద్రారెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు చిలుకూరు శ్రీ బాలాజీ దేవాలయంలో,ఆర్యమైసమ్మ దేవాలయం, మహేశ్వరం శ్రీ రాజరాజేశ్వరి ఆలయం, కర్మాన్ ఘాట్ శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. చేవెళ్ల నియోజకవర్గం, కౌకుంట్ల గ్రామంలో దివంగత నేత పట్లోళ్ళ ఇంద్రారెడ్డి సమాధి వద్ద నివాళులు అర్పించారు.

## కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ని కలిసిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే ....



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (నవంబర్ 10) : ఇటీవలే టీడీపీ పార్టీ కి రాజీనామా చేసి ముఖ్యమంత్రి కెసిఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరిన మాజీ టి టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ని తన నివాస కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీకి శంబీపూర్ రాజు, ఎమ్మెల్యే కే పీ వివేకానంద్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ లో బిఆర్ఎస్ పార్టీ ని బలోపేతం చేసి ఎమ్మెల్యే అభ్యర్థి కే పీ వివేకానంద్ గెలుపుకు తనవంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## మల్లారెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించండి

### డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్




మేడిపల్లి (వాయిస్ టుడే ప్రతినిధి):– ఎన్నికల ప్రచారంలో కార్యక్రమం లో భాగంగా పీర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధిలోని 17వ డివిజన్ లో గడప గడపకు తిరుగుతూ బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను ఓటర్లకు తెలియజేస్తూ,రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి చామకూర మల్లారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు.

## కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాజస్థాన్ తరహాలో న్యాయవాదుల కోసం ప్రత్యేక రక్షణ చట్టం

### కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మైనంపల్లి హనుమంతరావు



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాజస్థాన్ తరహాలో న్యాయవాదుల కోసం ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మైనంపల్లి హనుమంతరావు, ఉప్పల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మందముల పరమేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు. మల్కాజిగిరి బార్ అసోసియేషన్ అడ్వకేట్లు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న వారు. మేడ్చల్ మల్కాజిగిరిలో బార్ సోసియేషన్ కు సొంత భవనాన్ని నిర్మించేందుకు చొరవ తీసుకుంటామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో న్యాయవాదులంతా కాంగ్రెస్కు మద్దతు ఇవ్వాలని వారు కోరారు.

## నామినేషన్ వేసిన వర్కటం జగన్నాథ్ రెడ్డి...

ముక్తల్ నవంబర్ 10 వాయిస్ టుడే ప్రతినిధి: మఖ్తల్ అసెంబ్లీకి బీఎస్పీ తరపున వర్కటం జగన్నాథ్ రెడ్డి శుక్రవారం మరోసారి నామినేషన్ వేశారు. గురువారం అట్టహసంగా నామినేషన్ వేసిన వర్కటం...తన సతీమణితో కలిసి మరో సెట్ నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం మాట్లాడుతూ... ఏనుగు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# అభివృద్ధిని చూసి ఆదరించాలి





**ప్రజా సంక్షేమంలో టిఆర్ఎస్ ఫస్ట్**

**అభివృద్ధి కోసం అహర్నిశలు పని చేశా**

**ఇకముందు కూడా పని చేస్తా: ఎర్రబెల్లి దయాకర్ రావు**

పెద్దవంగర: పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని చూసి ఆదరించాలని మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని పాలకుర్తి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండలంలోని కోరిపల్లి, కొత్తపల్లి, పోచారం, గంట్లకుంట, పోచంపల్లి, ఔతాపురం, ఉప్పరగూడెం గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలలో మహిళలు, దయాకర్ రావుకు కోలాటాలతో, బతుకమ్మలతో, డప్పు చప్పులతో ఘన స్వాగతం పలికారు. గ్రామాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ నెమరు గోమ్ముల సుధాకర్ రావు, ఎర్రం రెడ్డి తిరుపతి రెడ్డి తో కలిసి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందని గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలే కాకుండా ప్రజలకు అవసరమయ్యే పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్న ఘనత కేసీఆర్ దే అని అన్నారు. కొన్ని పార్టీల వారు అమలుకు నోచుకోని హామీలు ఇస్తూ ఓట్ల కోసం వస్తున్నారని అలాంటి వారిని నమ్మవద్దని సూచించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల కోసం సౌభాగ్య లక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టి ఎలాంటి పింఛను లేని మహిళలకు నెలకు రూపాయలు 3000 అందించడం జరుగుతుందని తెలిపారు. అలాగే రైతులకు పెట్టుబడి సహాయం సంవత్సరానికి ఎకరానికి రూపాయలు 16,000 ఇస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ఆయా గ్రామాల నాయకులు, మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



## ఈటల రాజేందర్ కు మద్దతుగా ఇంటింటికి విస్తృత ప్రచారం

### హాజరైన మెదక్ పార్లమెంట్ కన్వీనర్ రామ్మోహన్ గౌడ్

మెదక్ తూప్రాన్ నవంబర్ 10 ప్రజాబలం న్యూస్ : మెదక్ జిల్లా గజ్వేల్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ మద్దతుగా భారతీయ జనతా పార్టీ , మెదక్ పార్లమెంట్ కన్వీనర్ వర్గంటి రామ్మోహన్ గౌడ్ తూప్రాన్ మండల అధ్యక్షుడు మహేష్ యాదవ్, యావపూర్ గ్రామంలో ఇంటింటికి విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మెదక్ పార్లమెంట్ కన్వీనర్ వర్గంటి రామ్మోహన్ గౌడ్ ముఖ్య అతిధి హాజరై ఇంటింటికి విస్తృత ప్రచారంలో ఈటెల రాజేందర్ సేవలను గుర్తిస్తూ ఆయన స్వభావము వ్యక్తిగతం గురించి తెలియజేస్తూ, ఆశాజ్యోతి నిరుపేదలకు అండగా ఉండే వ్యక్తి అని ఆపదలు ఉన్నవారికి నేనున్నాను వచ్చే మనసున్న మారాజు ఈటెల రాజేందర్ అని , ఇంటింటా ప్రచారం , రైతుల పొలాల వద్దకు వెళ్లి బిజెపికి మద్దతుగా కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు.